ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

శనివారం 23 మే 2026 | www.prajajyothinews.com | పేజీలు :10


# కరీంనగర్ అభివృద్ధికి రూ.840 కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షణీయం

## – సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో,మే 22 (ప్రజాజ్యోతి ) అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) పథకం కింద కరీంనగర్ పట్టణ అభివృద్ధికి రూ.840 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కేంద్ర హోంశాఖ సహాయ పనులను వేగవంతం చేస్తోందని అన్నారు.కరీంనగర్ పట్టణాభివృద్ధికి



# తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- కొండాపూర్ ఘటన బాధాకరం.. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలి

మేడిపల్లి,మే22 ప్రజాజ్యోతిదేశంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఇటీవల మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామం

# సమన్వయంతో పనిచేస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం

: కలెక్టర్ కోయ శ్రీహర్ష

- పనులను ఒత్తిడితో కాకుండా బాధ్యతాభావంతో, ఆసక్తితో నిర్వహిస్తేనే సానుకూల ఫలితాలు
- పెండింగ్‌లో ఉన్న పనులను ప్రత్యేక దృష్టితో పూర్తి చేయాలి
- 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహణ




# అగ్నికి ఆహుతి ..

- వంద ఎకరాల్లో పంట నష్టం
- ధర్మాజీపేటలో వరి గడ్డి కట్టలు , మామిడి తోటలు దగ్ధం..
- తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులు
- మండలంలో ఫైర్ ఇంజన్ లేక రైతుల ఆవేదన



# జిల్లాలో అక్రమ మట్టి రవాణా పై పోలీసుల కొరడా

వేములవాడ,మే,22:ప్రజాజ్యోతి సిరిసిల్ల డివిజన్ వేములవాడ డివిజన్ పరిధిలో ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా మట్టి తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి జిల్లాలో అక్రమ మట్టి రవాణాను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు.



# సాగు ఖర్చులు తగ్గించుకోవాలి

### – 'రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు' కార్యక్రమంలో శాస్త్రవేత్తల సూచనలు



**ఇల్లందకుంట మే 22(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో శుక్రవారం 'రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతులతో నేరుగా సమావేశమై వానాకాలం సాగు సన్నద్ధతపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ అధిక దిగుబడుల కోసం మోతాదుకు మించి రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియా వాడటం వల్ల సాగు ఖర్చులు పెరగడమే కాకుండా నేల సారం దెబ్బతింటుందని అన్నారు. రైతులు మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాలను ఎంపిక చేసుకుంటే ఆర్థికంగా లాభపడే అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేందుకు అవసరమైన మేరకే ఎరువులు, పురుగుమందులు వినియోగించాలని సూచించారు. సాగునీటిని పొదుపుగా వాడుతూ భావితరాలకు అందేలా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్థిరమైన ఆదాయం కోసం పంట మార్పిడి విధానాలను పాటించాలని, ఆరోగ్యకరమైన ఆహారం కోసం సేంద్రీయ సాగుపై రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. మండల వ్యవసాయాధికారి ఎం. సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ ఏలేటి నిర్మల, వ్యవసాయ విస్తరణాధికారి మమత పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై శాస్త్రవేత్తలను వివిధ అంశాలపై ప్రశ్నించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. గ్రామానికి నేరుగా వచ్చి సూచనలు అందించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# శ్రీరాములపల్లిలో సందడి చేసిన షార్ట్ ఫిలిం షూటింగ్

### –మానవ సంబంధాల నేపథ్యంలో తెరకెక్కుతున్న భావోద్వేగ కథా చిత్రం



**ఇల్లందకుంట మే 22 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామం గురువారం సినీ సందడితో కళకళలాడింది. స్థానిక ప్రతిభను ప్రోత్సహిస్తూ బయ్యారం వీరన్న క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో రూపొందిస్తున్న కొత్త షార్ట్ ఫిలిం షూటింగ్ ఘనంగా ప్రారంభమైంది. గ్రామీణ వాతావరణంలో సహజత్వానికి దగ్గరగా చిత్రీకరణ జరగడం అక్కడి ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఈ షార్ట్ ఫిలింకు ఆకునూరి అజయ్ దర్శకత్వం వహిస్తుండగా, రాజేందర్ కెమెరామెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గ్రామీణ జీవన శైలికి అద్దం పట్టేలా, కుటుంబ బంధాలు మరియు మానవ సంబంధాల విలువలను ప్రతిబింబించే విధంగా చిత్ర కథ రూపొందించబడినట్లు దర్శకుడు తెలిపారు. ముఖ్యంగా వయస్సుతో సంబంధం లేకుండా భార్యాభర్తల మధ్య ప్రేమ, అనురాగాలు, పరస్పర అవగాహన, అన్యోన్యతలు జీవితాంతం నిలిచే బంధమనే సందేశాన్ని ఈ షార్ట్ ఫిలిం ద్వారా ప్రేక్షకులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ చిత్రంలో బయ్యారం వీరన్న, రోజా, మొలంగూర్ పూదరి ప్రసాద్, ఎదులాపురం అశోక్, గారంపల్లి రాజేశ్వరరావు తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాత్రలకు అనుగుణంగా నటీనటులు సహజమైన అభినయంతో ఆకట్టుకుంటున్నారని చిత్రబృందం తెలిపింది. గ్రామీణ నేపథ్యంలో సాగే సన్నివేశాలను ఎంతో సహజంగా తెరకెక్కిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఎదులాపురం అశోక్ ఈ చిత్రంలో నటించడం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామానికి చెందిన వ్యక్తి చిత్రంలో నటించడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆయనకు అభినందనలు తెలిపారు. స్థానిక కళాకారులకు ఇలాంటి అవకాశాలు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. షూటింగ్ కార్యక్రమం శ్రీరాములపల్లిలోని ఎదులాపురం నరేందర్ ఇంట్లో నిర్వహించారు. ఇంటి ఆవరణలో కుటుంబ భావోద్వేగాలకు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. షూటింగ్‌ను తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్థానికంగా చిత్రీకరణ జరగడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇంకా రెండు రోజుల పాటు శ్రీరాములపల్లిలోనే షూటింగ్ కొనసాగనున్నట్లు దర్శకుడు ఆకునూరి అజయ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న కళాకారులను ప్రోత్సహిస్తూ, సమాజానికి మంచి సందేశం ఇచ్చే విధంగా చిత్రాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు. విడుదల అనంతరం ప్రేక్షకుల ఆదరణ పొందుతుందనే ఆశాభావాన్ని చిత్రబృందం వ్యక్తం చేసింది.

## అప్పుల బాధతో రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం, మే 22, ప్రజాజ్యోతి:** వ్యాపార నష్టాలు, అప్పుల ఒత్తిడితో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదర్శనగర్‌కు చెందిన గంగిశెట్టి లక్ష్మణ్ (60), గత కొన్ని సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు ప్రైవేటుగా చిట్టీలు నిర్వహిస్తున్నా డు. వ్యాపారంలో నష్టాలు రావడంతో అప్పులపాలై, వాటిని తీర్చలేని పరిస్థితి ఏర్పడింది. అప్పులు ఇచ్చిన వారు తరచూ డబ్బులు అడుగుతుం డటంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి వస్తానని భార్య వినోదకు చెప్పి వెళ్లిన లక్ష్మణ్ తిరిగి ఇంటికి రాలేదు. సాయంత్రం 6.30 గంటల సమయంలో భార్య ఫోన్ చేయగా పని ఉందని తర్వాత వస్తానని తెలిపాడు. రాత్రి అ యినా ఇంటికి రాకపోవడంతో కుట ుంబ సభ్యులు ఆందోళన చెందారు. అ నంతరం ఓ వ్యక్తి లక్ష్మణ్ ఫోన్ నుం చే వి నోదకు కాల్ చేసి తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ సమీ పంలోని చెట్టుకు ప్లాస్టిక్ తాడుతో ఉరివేసుకుని వేలాడుతు న్నాడని సమాచారం ఇచ్చా డు. వెంటనే అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యు లు లక్ష్మణ్ మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి భార్య గంగిశెట్టి వినోద ఫిర్యాదు మేర కు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.



## గంజాయి, మత్తు పదార్థాల విక్రయం సేవనంపై కఠిన చర్యలు తప్పవు

### –బస్టాండ్, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలలో డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు : సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు



**సుల్తానాబాద్, మే 22: (ప్రజా జ్యోతి)** గంజాయి ఇతర మత్తు పదార్థాల సేవనం, విక్రయం, రవాణాపై కఠిన చర్యలు తప్పవని సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు హెచ్చరించారు. సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో నార్కోటిక్ బృందం, పోలీసు సిబ్బంది సంయుక్తంగా యాంటీ నార్కోటిక్స్ డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద ప్రాంతాలను డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల అనంతరం సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని, యువత ముఖ్యంగా వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను సేవించినా, విక్రయించినా, రవాణా చేసినా చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పోలీసులు ఆధునిక పరీక్షలు, ప్రత్యేక నిఘా చర్యల ద్వారా మత్తు పదార్థాల వినియోగదారులు, విక్రేతలను గుర్తించి కేసులు నమోదు చేస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రైస్ మిల్లులు, ఇటుక బట్టీల యజమానులు తమ పరిసర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎవరైనా గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, శాంతియుత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ తనిఖీల్లో ఎస్సై చంద్రకుమార్, అశోక్‌రెడ్డి, నార్కోటిక్ విభాగం సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మన్నెంపెల్లి గ్రామ శివారులో అగ్ని ప్రమాదం



**తిమ్మాపూర్, మే 22 (ప్రజాజ్యోతి) :–** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపెల్లి గ్రామ శివారులో శుక్రవారం ఉదయం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తక్షణమే స్పందించి ఫైర్ స్టేషన్ నుండి ఫైర్ సిబ్బందిని పిలిపించి మంటలు అదుపులోకి తీసుకురావడానికి ఫైర్ సిబ్బంది రైతులు చాలా కష్టపడి అదుపులోకి తీసుకురావడం జరిగింది. దీనివల్ల వరి కట్టలతో పాటుగా ఒక పవర్ టిల్లర్ మక్కా పంట పైపులు దగ్ధమయ్యాయి కావున ప్రభుత్వం బాధితులకు అండగా నిలవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు

# తీవ్ర ఎండలు, వేడి గాలులపై అప్రమత్తంగా ఉండాలి

## వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలి: డీఎంహెచ్ఓ డాక్టర్ కే ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి, ప్రతినిధి మే 22 ప్రజా జ్యోతి;** జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ హెచ్చరికల మేరకు పెద్దపల్లి జిల్లాలో రానున్న రోజుల్లో తీవ్ర ఎండలు, వేడి గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. ఎండ సమయంలో అధిక శ్రమ చేయకుండా ఉండాలని, చెప్పులు లేకుండా బయట తిరగవద్దని తెలిపారు. వేసవి సమయంలో వంట చేసే ప్రదేశాల్లో తగినంత గాలి వచ్చేలా తలుపులు, కిటికీలు తెరిచి ఉంచాలని సూచించారు. ఆల్కహాల్, టీ, కాఫీ, కూల్‌డ్రింక్స్ వంటి పానీయాలను తగ్గించాలని, ఇవి శరీరంలోని నీటిని తగ్గించే అవకాశం ఉందన్నారు. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం, నిల్వ ఆహారం తీసుకోవద్దని సూచించారు. ఎండలో ఆపి ఉంచిన వాహనాల్లో పిల్లలు లేదా పెంపుడు జంతువులను వదిలివేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. వేసవి కాలంలో శరీరంలో నీటి శాతం తగ్గకుండా తరచూ తగినంత నీరు తాగాలని, దాహం వేయకపోయినా నీరు తీసుకోవడం అవసరమన్నారు. ప్రయాణాల సమయంలో తాగునీరు వెంట తీసుకెళ్లాలని, ఓఆర్ఎస్, నిమ్మరసం, మజ్జిగ, లస్సీ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. తర్బూజా, దోసకాయ, ఆరెంజ్, ద్రాక్ష వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదన్నారు. వీలైనంత వరకు చల్లని ప్రదేశాల్లో ఉండాలని, పగటి సమయంలో కిటికీలు, కర్టెన్లు మూసి ఉంచి రాత్రి వేళ చల్లని గాలి వచ్చేలా తెరవాలని సూచించారు. బయట పనులను ఉదయం లేదా సాయంత్రం వేళల్లో చేసుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలుగా మగత, తలనొప్పి, వికారం, వాంతులు, విపరీతమైన దాహం, వేగంగా శ్వాస తీసుకోవడం, గుండె వేగంగా కొట్టుకోవడం, మూత్రం తగ్గిపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయని తెలిపారు. ఇలాంటి లక్షణాలు గమనించిన వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తీసుకోవాలని, అవసరమైతే వెంటనే వైద్య సహాయం పొందాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలని, స్పృహలో ఉంటే నీరు, ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి పానీయాలు ఇవ్వాలని తెలిపారు. బాధితుడు అపస్మారక స్థితిలో ఉన్నా, చెమట పట్టడం ఆగిపోయినా వెంటనే 108కు కాల్ చేసి వైద్య సహాయం పొందాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కే ప్రమోద్ కుమార్ సూచించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

## – రైతులకు రూ.207 కోట్లకు పైగా చెల్లింపులు
## – జిల్లా పౌరసరఫరాల శాఖ డీఎం ముప్పిడి శ్రీకాంత్



**పెద్దపల్లి ప్రతినిధి, మే 22 ప్రజా జ్యోతి;** యాసంగి 2025–26 సీజన్‌లో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా కొనసాగిస్తున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ డీఎం ముప్పిడి శ్రీకాంత్ తెలిపారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం తరలింపు, చెల్లింపుల ప్రక్రియను సమన్వయంతో చేపడుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 334 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించగా, అన్ని కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం 308 కేంద్రాల్లో కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో 60 కేంద్రాలు, పీఏసీఎస్ ద్వారా 244 కేంద్రాలు, హాకా ఆధ్వర్యంలో 4 కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 25,29,247 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. అందులో సన్న రకం ధాన్యం 6,31,440 క్వింటాళ్లు, దొడ్డు రకం ధాన్యం 20,07,408 క్వింటాళ్లు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 2,50,565 క్వింటాళ్ల ధాన్యం నిల్వగా ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 28,221 మంది రైతులు ధాన్యం విక్రయించారని, మొత్తం 27,736 ఆన్‌లైన్ లావాదేవీలు నమోదు అయినట్లు తెలిపారు. ఆన్‌లైన్ ఎంట్రీలలో 88 శాతం ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు. అలాగే 24,826 ట్రక్ షీట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయబడినట్లు చెప్పారు. రైతులకు చెల్లింపుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డీఎం ముప్పిడి శ్రీకాంత్ తెలిపారు. ఇప్పటివరకు రూ. 207.90 కోట్ల మేర రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. మొత్తం చెల్లింపుల్లో 80 శాతం పూర్తయిందన్నారు. ఐకేపీ ద్వారా రూ. 87.98 కోట్లు, పీఏసీఎస్ ద్వారా రూ. 46.40 కోట్లు, హాకా ద్వారా రూ. 73.52 కోట్ల చెల్లింపులు జరిగినట్లు వివరించారు. ధాన్యం నిల్వలు, రవాణా ప్రక్రియలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సీసీఎస్ గోదాములకు 8,07,300 గన్నీ బ్యాగులు జారీ చేయగా, ప్రస్తుతం 4,99,700 బ్యాగులు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 124 రైస్ మిల్లులను ట్యాగ్ చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ, మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ధాన్యం తరలింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని డీఎం ముప్పిడి శ్రీకాంత్ తెలిపారు. రైతులు

# భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు జన గణన కీలకం

## – సెన్సెస్ చార్జ్ ఆఫీసర్ బషిరొద్దిన్



**కరీంనగర్ కార్పొరేషన్, మే 22( ప్రజాజ్యోతి )** భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు జన గణన కీలకమని ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని సెన్సెస్ చార్జ్ ఆఫీసర్ బషిరొద్దిన్ సూపర్ వైజర్లు ను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం రోజు “ జన గణన “ సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశం జరిగింది. నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న మొదటి దశ (హౌజ్ లిస్టింగ్) జన గణన ప్రక్రియ విధానం, క్షేత్రస్థాయిలో ఎన్యూమరేటర్లు వివరాల సేకరిస్తున్న తీరు తదితర విషయాలను సూపర్ వైజర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జన గణన పై పలు సూచనలు చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ…నగరంలోని హౌజ్ లిస్టు బ్లాక్ ల వారిగా ప్రతి ఇంటినీ సర్వే చేయాలని… మొదటి దశ గణనలో హౌజ్ నంబరింగ్, నివాస గృహాల వివరాల సేకరణ అత్యంత కీలకమని సూచించారు. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్‌ల పరిధిలో ప్రతి ఇంటినీ సందర్శించి, ఖచ్చితమైన వివరాలను సేకరించేలా సూపర్ వైజర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ఎక్కడా ఏ ఒక్క ఇల్లు తప్పిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్యూమరేటర్లకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక లేదా ఇతర సమస్యలను సూపర్ వైజర్లు తక్షణమే పరిష్కరిస్తూ, ప్రక్రియ వేగవంతంగా సాగేలా చూడాలన్నారు. ప్రజల జీవన స్థితిగతులు, గృహాల వసతుల సమాచారాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్ ప్రకారం పక్కాగా నమోదు చేసేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు దాదాపు 35% జన గణన ప్రక్రియ పూర్తి చేసిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. జూన్ 9 లోపు పూర్తి చేసేలా సూపర్ వైజర్లు చర్యలు తీసుకోవాలనిసంబంధిత అంశాన్ని ఎన్యూమరేటర్లకు సూచించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ గణాంకాలే ప్రాతిపదిక అని, అందువల్ల నగర ప్రజలందరూ తమ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు సహకరించి ఖచ్చితమైన వివరాలు అందించి విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సెన్సస్ ఆఫీసర్ ఖాధర్ మొహియుద్దీన్, అదనపు చార్జ్ ఆఫీసర్లు వేణు, శ్రీధర్, జన గణన మాస్టర్ ట్రైనర్లు, సూపర్ వైజర్లు, పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

## – మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**తిమ్మాపూర్, మే 22 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో రైతుల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్బంగా బాలకిషన్ మాట్లాడుతూ రైతులను మోసం చేసిన ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని రైతుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వ వైఖరి దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందిరైతు రుణమాఫీ, పంట నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు,వ్యవసాయాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగేంతవరకు వదిలి పెట్టమని రసమయి బాలకిషన్ పేర్కొన్నారు.రైతు కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, శేఖర్ బాబ పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం

: కలెక్టర్ కోయ శ్రీహర్ష

పనులను ఒత్తిడితో కాకుండా బాధ్యతాభావంతో,

ఆసక్తితో నిర్వహిస్తేనే సానుకూల ఫలితాలు

పెండింగ్‌లో ఉన్న పనులను ప్రత్యేక

దృష్టితో పూర్తి చేయాలి

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహణ






**పెద్దపల్లి, ప్రతినిధి మే-22 ప్రజా జ్యోతి;** జిల్లాలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లాస్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ప్రతి వారం ఒక్కో శాఖకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండున్నర సంవత్సరాలుగా చేపట్టిన సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి నుంచి ఫీడ్బ్యాక్ స్వీకరించేందుకు ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్బ్యాక్ ఆధారంగా అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తోందని, అందుకే నేడు జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేలా ప్రణాళిక రూపొందించామని అన్నారు. క్లియరెన్స్ పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఇందులో భాగస్వామ్యం కావాలని, ప్రతి అధికారి "ఇది నా బాధ్యత" అనే భావనతో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కాలానుగుణంగా మార్పులను స్వీకరించాలని, పనులను ఒత్తిడితో కాకుండా ఆసక్తి, బాధ్యతాభావంతో నిర్వహిస్తేనే సానుకూల ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు తమదైన బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధికి రూ.840 కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షణీయం

## – సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో,మే 22 (ప్రజాజ్యోతి )** అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) పథకం కింద కరీంనగర్ పట్టణ అభివృద్ధికి రూ. 840 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పట్టణాభివృద్ధి పనులను వేగవంతం చేస్తోందని అన్నారు. కరీంనగర్ పట్టణాభివృద్ధికి మంజూరైన రూ. 840 కోట్లలో కేంద్ర ప్రభుత్వం వాటా మినహా మిగిలిన రూ. 630 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తన వాటాతో పాటు హడ్కో రుణం ద్వారా భరించనున్నదని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చొరవను ప్రజలు అభినందించాలని కోరారు. గత స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా మిగిలిన రూ. 140 కోట్లలో రాష్ట్రప్రభుత్వం తన వాటాగా రూ. 70 కోట్లు విడుదల చేసిందని, ప్రాజెక్ట్ గడువు ముగియడంతో కేంద్ర ప్రభుత్వం తన వాటా విడుదల చేయలేకపోయిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈ నిధులతో మల్టీ స్టోర్డ్ పార్కింగ్ భవనాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో



భారీ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రధాని, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి లేఖలు రాశారని, వాటి ఫలితంగానే ఈ నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఈ సమావేశంలో వైద్యుల అంజన్ కుమార్, కాంతాల జగన్ రెడ్డి, పాడిశెట్టి భూమయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పెద్దిగారి తిరుపతి, బషీర్, సుదర్శన్, హనీఫ్, జిల్కర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్

పెద్దపల్లి ప్రతినిధి, మే - 22



**ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశం పొందేందుకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మార్చి 2026 లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 7.0 జి.పి.ఎ, అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన గ్రామీణ ప్రాంతానికి చెందిన ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు దీనికి అర్హులని, విద్యార్థులు మే 22 నుండి జూన్ 05 లోపు www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్, ఆశ్రమ, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కే.జి.బి.వి పాఠశాలలు, నవోదయ,కేంద్రీయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు మాత్రమే ఈ ప్రవే శానికి అర్హులు,?విద్యార్థులు తప్పనిసరిగా గత ఐదు సంవత్సరాల స్టడీ సర్టిఫికేట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, ?బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం క్రింద చదివిన వారు, సీబీఎస్‌ఈ, కేంద్రీయ,నవోదయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు తమ ఎస్.ఎస్.సి వివరాలను పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం మొదటి అంతస్తులో గల రూమ్ నెం. 232 లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించి, ఆ వివరాలను ఈ-పాస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని, దరఖాస్తుకు కావలసిన ధృవీకరణ పత్రాలు 10వ తరగతి ధృవీకరణ పత్రం. మీ సేవా ద్వారా పొందిన కుల ధృవీకరణ పత్రం. మీ సేవా ద్వారా పొందిన ఆదాయ ధృవీకరణ పత్రం,వసతి గృహ విద్యార్థి అయితే సంబంధిత సంక్షేమ అధికారి ధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు. విద్యార్థి బ్యాంక్ పాస్ బుక్, ?ఫిజికల్లీ ఛాలెంజ్డ్ సర్టిఫికేట్ (వర్తించే వారికి మాత్రమే), ఇతర పూర్తి వివరాల కొరకు కార్యాలయ పని దినములలో పెద్దపల్లి కలెక్టరేట్ లోని మొదటి అంతస్తు, రూమ్ నెం. 232 లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాచర్ల గుండారంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవం

## న్యాపకకబ్ చైర్మన్ రవీందర్రావు ప్రత్యేక పూజలు



**ఎల్లారెడ్డిపేట మే 22 (ప్రజాజ్యోతి)** ఎల్లా రెడ్డి పేట మండల రాచర్ల గుండారంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా గత మూడు రోజుల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ హోమయాగాలు చేశారు . శుక్రవారం రోజు ఉదయం సహకార బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్రావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సతీష్ రావు, శంకర్, శ్రీనివాసరావు, సర్పంచి ,ఉప సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి కొయ్యకాళ్లు కాల్చొద్దు.. నేల సారాన్ని కాపాడండి

## రైతులకు వ్యవసాయ శాఖ కీలక సూచనలు



**పెద్దపల్లి, ప్రతినిధి మే 22 ప్రజా జ్యోతి;** వరి పంట కోత అనంతరం రైతులు వరి కొయ్యకాళ్లు, ఇతర పంట అవశే షాలను కాల్చివేయడం వల్ల భూమి సారవంతత కోల్పోయి, భవిష్యత్తులో పంటల దిగుబ డిపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ హెచ్చరించింది. రైతులు ఇటువంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచిస్తూ శుక్రవారం వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రకటన విడుదల చేసింది. పంట అవశేషాలను కాల్చివేయడం వల్ల నేలలో ఉండే కోట్లాది సూక్ష్మ జీవులు, ఇతర జీవరాశులు నశించి భూమి నిస్సారంగా మారుతుందని అధికారులు తెలిపారు. నేలలోని సూక్ష్మజీవులే యూరియా, డి.ఏ.పీ, పొటాష్ వంటి ఎరువులను మొక్కలకు గ్రహించగల రూపంలోకి మార్చే కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అవి నశిస్తే ఎన్ని ఎరువులు వాడినా మొక్కలకు సరైన పోషకాలు అందవని వివరించారు. రి కొయ్యకాళ్లు, పంట వ్యర్థాలు మంచి సేంద్రియ పదార్థాలని, ఇవి భూమిలో కలిసిపోతే సేంద్రీయ కర్బనం పెరిగి నేల సారం మెరుగుపడుతుందని తెలిపారు. పశువుల ఎరువులు, సేంద్రియ ఎరువులు, చెరువు మట్టి వంటి సంప్రదాయ పద్ధతులను రైతులు మరవకూడదని సూచించారు. రైతులు వరి కొయ్యకాళ్లు కాల్చకుండా ప్యాడీ మల్చర్, రోటావేటర్ వంటి యంత్రాలతో వాటిని చిన్న ముక్కలుగా చేసి భూమిలో కలపాలని సూచించారు. అనంతరం సూపర్ ఫాస్ఫేట్, పశువుల మూత్రం లేదా వేస్ట్ డీకంపోజర్ వంటివి చల్లి నీరు పెట్టి దున్నితే భూమి మరింత సారవంతంగా మారుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా యూరియా వినియోగం సగానికి తగ్గడంతో పాటు భాస్వరం అవసరం కూడా తగ్గుతుందని, నేలలో కర్బన శాతం పెరిగి సూక్ష్మపోషకాలు మొక్కలకు సమృద్ధిగా అందుతాయని వ్యవసాయ శాఖ పేర్కొంది. దీంతో పంటలకు రోగ నిరోధక శక్తి పెరిగి, చీడపీడలను తట్టుకుని ఆరోగ్యంగా పెరుగుతాయని వివరించారు. తక్కువ సాగు ఖర్చుతో అధిక నాణ్యత కలిగిన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. "కన్నతల్లి లాంటి నేలతల్లిని కాల్చొద్దు.. నేల సారాన్ని కాపాడితేనే అధిక దిగుబడులు, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతాయి" అని జిల్లా వ్యవసాయ శాఖ రైతులకు విజ్ఞప్తి చేసింది.

# అప్రకటిత విద్యుత్ కోతల నుండి ప్రజలను కాపాడాలని ఎన్పీడీసీఎల్ డిఈ కి టిఆర్ఎస్ వినతి

**సిరిసిల్ల టౌన్ మే 22(ప్రజాజ్యోతి ):**వేసవికాలంతో జిల్లా ప్రజలు వేడికి ఇబ్బందులు ఎదుర్కొంటుండగా అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఎల్లారెడ్డిపేట మండలంలో అధిక విద్యుత్ కోతలు జరుగుతున్నాయని శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని టీజీ ఎన్పీడీసీఎల్ డిఈ అంజయ్యకు టిఆర్ఎస్ జిల్లా నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఎన్పీడీసీఎల్ డిఇ అంజయ్య తప్పకుండా అప్రకటిత కోతలు లేకుండా చూస్తామని, ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా చేసే బాధ్యత మాపై ఉందని ప్రజలకు సేవ చేయడానికి ముందుంటామని డిఈ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి జిల్లాలోని పలు మండలాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాత్రి వేళలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో కరెంటు తీసివేస్తుండడంతో చిన్నపిల్లలు, వృద్ధులు నిద్ర లేక ఆరు బయటనే గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సమయపాలన లేకుండా విద్యుత్ కోతలు ఉండడంతో ప్రజలు బేజారవుతున్నారని, తెలంగాణ



రక్షణ సేన పార్టీ నుండి విద్యుత్ అధికారుల దృష్టికి, డిఈ అంజయ్య కు విద్యుత్ కోతలతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దృష్టికి తీసుకెళ్లగా అప్రకటిత కోతలు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. టిఆర్ఎస్ అధినేత కవితక్క ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అధికారులను కలిసి విద్యుత్ సమస్యలపై వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మజీద్, వర్ధ సతీష్ కుమార్, కదిరే భాస్కర్ గౌడ్, సయ్యద్ జావిద్, ఆంజనేయులు, అశోక్, అంజన్న, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కిట్లు ఎక్సైజ్ సి ఐ



**ఇల్లంతకుంట మే 22(ప్రజజ్యోతి)** గీతా కార్మికుల ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కి ట్లు ఎంతో ఉపయోగపడతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎక్సైజ్ సీఐ ఎం శ్రీనివాస్ అన్నారు శుక్రవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా. ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట ఇల్లంతకుంట గీతా కార్మికులకు శుక్రవారం ఆయన కాటమయ్య రక్షణ కిట్లను అందజేసి మాట్లాడారు. గీతా కార్మికులకు ప్రమాదాల భారీ నుండి కాటమయ్య రక్షణ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. కాటమయ్య రక్షణ కి ఇట్లు ఏ విధంగా ఉపయోగించాలో గీతా కార్మికులకు శిక్షణ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. కాటమయ్య రక్షణ కిట్లు పొందిన గీతా కార్మికులు సద్వినియోగపరచుకొని ప్రమాదాల బారి నుండి కాపాడుకోవాలని సీఐ శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో ఎస్సై ప్రణీత్ గౌడ్, సంతోష్,కోమల, రమేష్ ప్రశాంత్, ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, రహీంఖాన్ పేట గౌడ సంఘం అధ్యక్షుడు తిరుపతి గౌడ ,సంఘ సభ్యులు వెంకటేశం, అంతటి శ్రీనివాస్, ముంజ భాస్కర్ గౌడ్, కొయ్యడ చందు గౌడ్, పరుశరామ్ గౌడ్ ,మల్లేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దగ్ధమైన రైతులను ఆదుకుంటాం

## నష్టపరిహారం అందేలా కృషి చేస్తాం: విప్ చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి ప్రతినిధి, మే 22 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గాంధీనగర్‌లో ప్రమాదవశాత్తు వరి ధాన్యం కుప్పలు, పంట పొలం దగ్ధమైన ఘటన బాధాకరమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. గురువారం జరిగిన ఘటనలో నష్టపోయిన రైతులు తోట రామకృష్ణ, తోట రాకేష్‌లను పరామర్శించి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతులకు తన వంతుగా నగదు సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని, నష్టపరిహారం అందేలా ప్రభుత్వ దృష్టికి



తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ధాన్యం కాలిపోయిన రైతులు అధైర్యపడవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటోందని తెలిపారు. గాంధీనగర్‌లో నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం

## –ఎమ్మెల్యే విజయరమణరావు దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు

**పెద్దపల్లి, ప్రతినిధి మే 22 ప్రజా జ్యోతి;** వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నెల రోజులుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తరుగుదల, అధిక తూకాలు, బార్దాన్ కొరత, కనీస సౌకర్యాల లేమితో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రైతులు డీసీఎంఎస్ గోదాంల వద్ద రాత్రింబవళ్లు కాపలా కాస్తున్న పరిస్థితి నెలకొన్నదన్నారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రైతుల సమస్యలపై నిర్వహించిన ప్రెస్‌మీట్‌కు అధికార పార్టీ నాయకులు వ్యక్తిగత విమర్శలతో స్పందించడం సరికాదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు దాసరి మనోహర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేసినట్లు తెలిపారు. రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న మొత్తం ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తయ్యే వరకు రైతుల పక్షాన నిలుస్తామని ఉప్పు రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం

– కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై బీజేపీ విమర్శలు



**పెద్దపల్లి, మే 22:** రైతు సమస్యలను పక్కదారి పట్టించేందుకు అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నారని బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం విమర్శించారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో మరియు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేల పాలనలో అభివృద్ధి కంటే అక్రమ మట్టి దందాలు, రాజకీయ ఆరోపణలకే ప్రాధాన్యం లభించిందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మొక్కజొన్న కుప్పలు అలాగే ఉండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. లారీలు అందుబాటులో లేక కొనుగోళ్లు నిలిచిపోతుండగా, వర్షాలు వస్తే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువకు దళారులు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 23 పంటలకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు గన్నీ బ్యాగులు, హమాలీ, రవాణా ఖర్చులను భరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం నిర్వహణ బాధ్యత మాత్రమే చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని, బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పది టాపర్లకు ఘన సన్మానం

– విద్యతోనే సమాజాభివృద్ధి: అధ్యక్షుడు బండారి నర్సయ్య



**ఇల్లంతకుంట మే 22 (ప్రజాజ్యోతి)** అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 137వ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివి పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మంగళవారం ఘనంగా సన్మానించారు. మెమొంటోలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బండారి నర్సయ్య మాట్లాడుతూ విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమన్నారు. రాబోయే రోజుల్లో మీరు కలలుగన్న చదువులు చదివి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా ఎదిగి సమాజ మార్పుకు కృషి చేయాలని సూచించారు. మీ చదువు మరో పది మందికి సాయపడేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ మొదటి మెట్టులో రాణించిన మీరు అన్ని తరగతుల్లోనూ ఇదే విధంగా టాప్ ర్యాంకులు సాధించాలని కోరారు. ఇదే విధంగా ప్రతి సంవత్సరం ప్రతిభ కలిగిన విద్యార్థులను క్లబ్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ జిల్లా చైర్మన్ డా. ఎలగందుల శ్రీనివాస్, జిల్లా పీఆర్వో పుల్లెల శ్యామ్, జిల్లా వైస్ గవర్నర్ విద్యాసాగర్, ఇల్లంతకుంట క్లబ్ ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు, కోశాధికారి బొంగోని సత్యనారాయణ, పీఆర్వో రాజెల్లయ్య, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, మీడియా ఇన్‌చార్జి దయ్యాల సురేష్, సలహాదారులు మొగిల్ల బాబు, పర్శ ఐలయ్య, కీసరి కనుకయ్య, కోహెడ భాస్కర్, హెల్త్ క్యాంప్, బ్లడ్ డొనేషన్, ఐ డొనేషన్ ఇన్‌చార్జిలు రేగుల కార్తీక్, అంతటి తిరుపతి, దినేష్, కొమిరె శ్రీనివాస్, మహేష్, గడ్డం రవి, మ్యాకల ఐలయ్య, బండారి మాధవి, అంతటి సుజాత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో అక్రమ మట్టి రవాణా పై పోలీసుల కొరడా



**వేములవాడ, మే, 22:** ప్రజాజ్యోతి సిరిసిల్ల డివిజన్ వేములవాడ డివిజన్ పరిధిలో ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా మట్టి తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి జిల్లాలో అక్రమ మట్టి రవాణాను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు అక్రమ మట్టి రవాణాకు సంబంధించి మొత్తం 19 కేసులు నమోదు చేసి, 45 వాహనాలను (27 ట్రాక్టర్లు, 11 టిప్పర్స్, 07 జేసిబి లు) సీజ్ చేసినట్లు వెల్లడించారు. అక్రమ మట్టి రవాణాపై పోలీసుల వరుస దాడులు కొనసాగిస్తూ కేసులు నమోదు చేయడం, వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి త్రవ్వకలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవని, జిల్లాల్లో ఎక్కడైనా మట్టిని తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా సంబంధించిన శాఖ నుండి అనుమతి పొందాలని లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించినా తవ్వకాలు చేసినా నిల్వ చేసినా సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 3 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారువేముల వాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 2 ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్ చేశారుబోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి ఒక జేసీబీ, 4 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 2 టిప్పర్లు, 5 ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్ చేశారువేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు

# అగ్నిప్రమాద బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలి..

-అధికారులకు వినతిపత్రాలు సమర్పణ..



**ఇల్లంతకుంట, మే 22 (ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులు శుక్రవారం ఎం ర్ ఓ ఎం పి డి ఓ ఎ ఓ లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. గ్రామానికి చెందిన రైతుల వరి పంటలు, వరి కుప్పలు, బోరు సామగ్రి అగ్నికి ఆహుతై తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. తమకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వపరంగా తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అగ్నిప్రమాదంలో కైరి పరుశురాం వరి పంటతో పాటు బోరు మోటార్, విద్యుత్ వైర్లు దగ్ధమవగా, దారవేణి దేవయ్యకు చెందిన వరి కుప్ప గడ్డి, దారవేణి ఎల్లయ్యకు చెందిన రెండు వరి కుప్పలు కాలిపోయాయి. అలాగే దారవేణి శ్రీనుకు చెందిన బోరు చాటర్లు, వొల్లాల మల్లయ్యకు చెందిన బోరు పైపులు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. ఆరు నెలల పాటు శ్రమించి పండించిన పంటలు క్షణాల్లో బూడిద కావడంతో తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# బస్తీబాట కార్యక్రమం కు హాజరు ఐనా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంటి మహేష్



**వేములవాడ, మే, 22: ప్రజాజ్యోతి.** శుక్రవారం రోజున వేములవాడ నుండి ఎస్ సి మోర్చా రాష్ట్ర కా ర్యదర్శి సంటి మహేష్ హైదరాబాదులోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ దే వాలయంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగలి శ్రీకాంత్ ప్రత్యేకంగా రూపొందించి బిజెపి బస్తీబాట కేంద్ర ప్రభుత్వ ప్ర జా సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఆవిష్కరణ కార్యక్రమంకు హాజ రు అయినారు ఈ కార్యక్రమానికి భారతీయ జన తా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు ఎన్. రామచంద్రరావు బీజే పీ తెలంగాణ దళితమోర్చారాష్ట్ర అధ్యక్షులు క్రాంతికుమార్ ము ఖ్య అతిథులుగాహాజరై కరపత్రా న్నిఆవిష్కరించారు సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అ మలు చేస్తున్నపేదలురైతులు మ హిళలు, యువతసంక్షేమపథకాల వివరాలనుప్రజల్లోకివిస్తృతంగా తీసు కెళ్లాల్సిన అవసరంఉందని, ప్రతి కార్యకర్త ప్రజలకు అవగాహా న కల్పించే బాధ్యత తీసుకోవాల ని సూచించారు.

## విద్యుత్ కోతలు నివారించండి....
## ఎంపీటీసీఎల్ డి ఈ కి టిఆర్ఎస్ వినతి పత్రం



**ఎల్లారెడ్డిపేట మే 22(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఈరోజు తెలంగాణ రక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యుత్ కోతలు అప్రకటిత విద్యుత్తును అంతరాయాన్ని కలిగించే విధంగా ఎల్లారెడ్డిపేట పరిసర గ్రామాలకు ఇబ్బంది కలుగుతుంది రాత్రిపూట విద్యుత్ సప్లై అంతరాయం నివారించడానికి విద్యుత్ ఉద్యోగులు ప్రయత్నం చేయాలని కోరుతూ ఎంపీడీసీఎల్ డి ఈ కి వినతి పత్రం అందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని టీజీ ఎంపీడీసీఎల్ డీఈ అంజయ్యకు టిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీదు,వర్ద సతీష్ కుమార్ , కదిరి భాస్కర్ గౌడ్ సయ్యద్ జావీద్ ఆంజనేయులు ,అశోకు అంజన్న,దేవరాజులు తదితరులు వినతి పత్రం సమర్పించారు.

## ప్రమాదాల నివారణకు హెచ్చరిక సూచిక బోర్డులు.
### రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు.
### సిఐ రవీందర్...




**కోనరావుపేట, మే.22(ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ పరిధిలోని ఎల్లమ్మ దేవాలయం సమీపంలో ప్రమాదకరమైన మూలమలుపు వద్ద తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహన దారులను అప్రమత్తం చేయడానికి కోనరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు చందుర్తి సిఐ రవీందర్ తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలో పలు ప్రమాదాలు, ప్రాణ నష్టం ఘటనలు సంభవించి నందున వాహనదారులు మూల మలుపుల వద్ద అతివేగం ప్రమాదాలకు కారణ మవుతుందని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసరమైన జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని సిఐ రవీందర్, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నగర ప్రజల భద్రత.... జంతు సంరక్షణ, వాటి జనన నియంత్రణే ధ్యేయం

### - నగర మేయర్ కొలగాని శ్రీనివాస్





**కరీంనగర్ కార్పొరేషన్, మే 21(ప్రజా జ్యోతి ):-** నగర ప్రజల భద్రత.... జంతు సంరక్షణ, వాటి జనన నియంత్రణే ధ్యేయంగా కరీంనగర్ నగరపాలక సంస్థ పని చేస్తుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. భారత జంతు సంక్షేమ బోర్డు ( ఏడబ్ల్యు బిఐ) మార్గదర్శక, నిబంధనలను అనుసరించి కుక్కల కాటు సమస్యలను గణనీయంగా తగ్గించే దిశగా కరీంనగర్ నగరపాలక సంస్థ నూతనంగా జంతు సంరక్షణ, జనన నియంత్రణ కేంద్రం ( ఏబిసి సెంటర్) ను 43 లక్షల అంచనా నిధులతో నిర్మాణం చేసింది. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 6 వ డివిజన్ బొమ్మకల్ ప్రాంతంలో నూతనంగా నిర్మాణం చేసిన జంతు సంరక్షణ, జనన నియంత్రణ కేంద్రాన్ని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ వై సునిల్ రావు, పలువురు పాలకవర్గ సభ్యులతో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభం చేశారు. అనంతరం ఏనిమల్స్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం జనన నియంత్రణ కేంద్రం లో ఏర్పాటు చేసిన 20 ప్రీ ఆపరేటివ్ కెనల్స్, 18 పోస్టు ఆపరేటివ్ కెనల్స్, ( మొత్తం 38 కెనల్స్) ఆపరేషన్ థియేటర్, సర్జికల్ పరికరాలు, షాడోలెస్ ల్యాంప్, ఎలక్ట్రోకాటరీ యంత్రం, సర్జికల్ కేబుల్స్, వ్యాక్సిన్ రీ ఫ్రిజిలేటర్, వంటగది తదితర వసతి సౌకర్యాలను వారు పరిశీలించారు. అనంతరం అదనంగా మరో 62 కెనల్స్ ఏర్పాటు చేయడంతో పాటు చుట్టు కంపోడ్ వాల్ నిర్మాణం చేపట్టాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రజలకు సమస్యగా మారిన కుక్కల బెడదను తగ్గించేందుకు జనన నియంత్రణ ఆపరేషన్ చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... నగర ప్రజల రక్షణే ధ్యేయంగా మా పాలకవర్గం పని చేస్తుందని... నగరంలోని వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ద్వారా 6 వ డివిజన్ బొమ్మకల్ ప్రాంతంలో జంతు సంరక్షణ జనన నియంత్రణ కేంద్రాన్ని అత్యాధునిక వసతులతో నిర్మాణం చేశామని తెలిపారు. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కలను నియంత్రించేందుకు వాటి ద్వారా ప్రజలకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవల 41,43 డివిజన్లలో కుక్కకాటుకు గురై ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డట్లు గుర్తు చేశారు. ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం పూర్తి అత్యాధునిక వసతి సౌకర్యాలతో వీధి కుక్కలకు సురక్షితంగా కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం ?పోస్ట్ ఆపరేటివ్ కేర్ వార్డులలో 5 రోజులు ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. కుక్కలకు ఎలాంటి నొప్పి, ఇబ్బంది లేకుండా శస్త్రచికిత్సలు చేయడానికి ప్రత్యేక పశు వైద్యులు, డాగ్ క్యాచర్లు, సహాయక సిబ్బందిని కూడ అందుబాటులో ఉన్నారని తెలిపారు. నగరపాలక సంస్థ ద్వారా గత 2020 నుండి ఇప్పటి వరకు 5015 కుక్కలకు జనన నియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా ప్రస్తుతం ఏర్పాటు చేసిన ప్రీ, పోస్ట్ ఆపరేటివ్ కేర్ వార్డులకు అదనంగా మరో 62 ఆపరేటివ్ కేర్ వార్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని... అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మరో వైపు జంతు సంరక్షణ జనన నియంత్రణ కేంద్రానికి రక్షణగా త్వరలోనే కంపోండ్ వాల్ నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల వెంకటేష్, కార్పొరేటర్లు సోమిడి వేణు, భూపతి రవీందర్, బీజేపీ నాయకులు మొండయ్య, నాంపల్లి శ్రీనివాస్, అదనపు కమీషనర్ సువార్త, వెటర్నరీ అధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి, డీఈ దేవేందర్, ఏఈ భీంవర్ధన్ రెడ్డి, సానిటేషన్ సూపర్ వైజర్లు శ్యామ్ రాజ్, అనిల్, సానిటేషన్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## పెగడపల్లి ఘటన దళిత సమాజ ఆత్మగౌరవంపై దాడి

### - మాదిగ హక్కుల మండల ప్రధానకార్యదర్శి కూడెల్లి భరత్ కుమార్



**గంభీరావుపేట మే 22( ప్రజా జ్యోతి):** పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా దళితులపై జరిగిన అమానవీయ ఘటనను మాదిగ హక్కుల దండోరా గంభీరావుపేట మండల ప్రధాన కార్యదర్శి కూడెల్లి భరత్ కుమార్ తీవ్రంగా ఖండించారు. మొక్కు చెల్లించేందుకు బోనాలతో వెళ్లిన దళిత మహిళలను గుడిలోకి అనుమతించకుండా సుమారు ఆరు గంటల పాటు నిలబెట్టి కులం పేరుతో అవమానించడం దారుణమన్నారు. బాధితులు రోడ్డుపై బోనాలతో బైఠాయించి ఆందోళన చేపట్టడంతో పోలీసులు స్పందించి 20 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడం స్వాగతించదగ్గ విషయమని పేర్కొన్నారు. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి ఘటనలను మాదిగ హక్కుల దండోరా ఎట్టి పరిస్థితుల్లో సహించబోదని హెచ్చరించారు సునీల్ మాదిగ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో మాదిగ హక్కుల దండోరా బృందం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కూడెల్లి భరత్ కుమార్ డిమాండ్ చేశారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మార్కెట్ చైర్మన్

**చొప్పదండి, మే 22 (ప్రజాజ్యోతి):** చొప్పదండి శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మండలం లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సందర్శించారు. అధికారులతో వడ్ల కొనుగోలు ను వేగవంతం చేయాలని రైతుల సమస్యలను అర్థం చేసుకొని త్వరితగతిన పనులు జరిగేల చూడాలని అన్నారు. అనంతరం మండలం లోని రైస్ మిల్లులకు వెళ్లి రైస్ మిలర్ల యాజమాన్యం సిబ్బంది తో మాట్లాడారు. దిగుమతి అవుతున్న వడ్ల బస్తాలను లారీలలో తొందరగా అన్లోడ్ చేయించి రైతులకు సహకరించాలని కోరారు. రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో రైతులు,మిల్లర్ల యా 11జమాన్యం, సిబ్బంది



# గంజాయిపై ప్రత్యేక ఫోకస్

.. టీ షాపుల్లో సిగరెట్ తాగడంపై నిషేధం

గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు..

చట్టవిరుద్ధ కార్యకలాపాలకు కఠిన చర్యలు తప్పవు

సుల్తానాబాద్ సీఐ పొన్నమనేని రంజిత్ రావు తో

పాత్రికేయులు చిట్‌చాట్




**సుల్తానాబాద్, మే 22: (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని సుల్తానాబాద్ సీఐ పొన్నమనేని రంజిత్ రావు తెలిపారు. శుక్రవారం సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక పాత్రికేయులతో ఏర్పాటు చేసిన చిట్‌చాట్ కార్యక్రమంలో ఆయన పలు కీలక అంశాలపై మాట్లాడారు. సర్కిల్ పరిధిలో ప్రజలకు భద్రత కల్పించడం, యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో మత్తు పదార్థాల ప్రభావం యువతపై అధికంగా పడుతున్న నేపథ్యంలో గంజాయి విక్రయాలు, రవాణా, వినియోగం పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయని, ఎవరైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడితే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గంజాయి నిర్మూలన కోసం కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంపైనా దృష్టి పెడుతున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా రానున్న రోజుల్లో పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో యువతకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టీ షాపుల వద్ద, బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్ తాగడంపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టీ షాపులు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో ధూమపానం కారణంగా చిన్నారులు, విద్యార్థులు, ఇతరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని టీ షాపుల వద్ద సిగరెట్ తాగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ధూమపానం నిషేధిత ప్రాంతాల్లో సిగరెట్ తాగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో పోలీసులు ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీఐ తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘాలు, విద్యార్థులతో సమావేశాలు ఏర్పాటు చేసి చట్టాలపై, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో చిన్నచిన్న వివాదాలు పెద్ద సమస్యలుగా మారకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్కిల్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో రేడియం స్టిక్కర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాత్రి వేళల్లో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనపై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, అతివేగం, ట్రిపుల్‌రైడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తామని చెప్పారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని పేర్కొన్న సీఐ, సర్కిల్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. పట్టణంతో పాటు గ్రామాల్లో కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల సహకారం తీసుకుంటామని చెప్పారు. సీసీ కెమెరాల వల్ల నేరస్తులను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని వివరించారు. గుడుంబా తయారీ, విక్రయాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని సీఐ తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారీ లేదా విక్రయాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ మద్యం, గుడుంబా కారణంగా అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు .అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలు, చోరీలు, జూదం, బెట్టింగ్‌లు, ఇతర చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారిపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా పోలీ సులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే సమాజంలో శా ంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని సీఐ పొన్నమనేని రంజిత్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకుమార్ ఉన్నారు

## మత్తు పదార్థాల విక్రయాలు రవాణాపై కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ రమేష్

**వేములవాడ,మే,22:ప్రజాజ్యోతి.** చందుర్తి మండలంలోని పలు గ్రామాలలో కిరాణా, పాన్ షాప్స్ బస్ట్ స్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేం దుకు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని చందుర్తి ఎస్సై రమేష్ పేర్కొన్నారు.



## పల్లిమక్త రెండవ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం

– సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్



**కొనరావుపేట, మే.22(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలోని 2 వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి 2 వ వార్డులో దాదాపు 150 మీటర్ల మేరకు మంచినీటి కొరకై పైప్ లైన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామంలో తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామా అభివృధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ మరియు పాలకవర్గానికి అభినందనలు తెలుపుతూ ఇలాగే ప్రజాసేవలో ముందుండి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు జాగిరి కిరణ్ గౌడ్, మొకనపెల్లి బాలరాజు, ఆనందం ,గ్రామస్తులు భూమేష్ గౌడ్, ఆనందం, అజయ్, శంకర్, ప్రవీణ్, రజనీకాంత్, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల విక్రయాలు రవాణాపై కఠిన చర్యలు

– ఎస్ఐ కే ప్రశాంత్ రెడ్డి.



**కోనరావుపేట, మే .22(ప్రజా జ్యోతి)**మత్తు పదార్థాలు విక్రయించిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని కొనరావుపేట ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి ,అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో పలు గ్రామాలలో కిరాణా, పాన్ షాప్స్ బస్ట్ స్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలపాలని సూచించారు. ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని ఎస్ఐ పేర్కొన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లిలో తాడిచెట్లు దగ్ధం

## – జీవనోపాధి కోల్పోయిన గీత కార్మికుడు



**వీణవంక, మే 22( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు వ్యవసాయ పొలంలో కొయ్యలకు నిప్పంటించి వెళ్లడంతో మంటలు వేగంగా వ్యాపించి సమీపంలోని తాడిచెట్లను ఆవరించాయి. ఈ ఘటనలో గ్రామానికి చెందిన గీత కార్మికుడు చేపూరి శ్రీకాంత్ గౌడ్‌కు చెందిన కల్లు వారే తాడిచెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. తాడిచెట్లపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న శ్రీకాంత్ గౌడ్ ఒక్కసారిగా ఉపాధిని కోల్పోయి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. కాలిపోయిన చెట్లను పట్టుకుని కన్నీళ్లు పెట్టుకుంటూ "ఇవే నా జీవనాధారం.. ఇప్పుడు నా కుటుంబాన్ని ఎలా పోషించాలి" అంటూ వేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని తోటి గౌడ సంఘ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే ఘటనపై అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి



**వీణవంక, మే 22 ( ప్రజాజ్యోతి )** మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన వేల్పుల ఐలయ్య వడదెబ్బకు గురై శుక్రవారం మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఐలయ్య గంగిపల్లి గ్రామంలో జరిగిన బంధువుల అంత్యక్రియలకు హాజరై తిరిగి ఇంటికి చేరుకున్న అనంతరం తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో వడదెబ్బ తగిలినట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఐలయ్య మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మంథని బొక్కల వాగు కట్ట పై తాత్కాలిక మార్కెట్ షెడ్డు ప్రారంభం



**మంథని, మే 22 (ప్రజాజ్యోతి):** మంథని బొక్కల వాగు కట్ట పై కూరగాయలు, మాంసం విక్రయాల కోసం తాత్కాలికంగా నిర్మించిన మార్కెట్ షెడ్డు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో పాలక వర్గంతో కలిసి ప్రాబోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో టీయూఎఫ్ఐడీసి నిధులు రూ. 7 కోట్లతో పాత మార్కెట్ స్థానంలో నూతనంగా ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా భాగంగా బొక్కల వాగు కట్ట పై ఉన్న ఓపెన్ జిమ్ సమీపంలో ఉన్న విశాలమైన స్థలములో కూరకాయలు, చికెన్, మటన్ మార్కెట్ వ్యాపారులకు అనుకూలంగా బొక్కల వాగు కట్ట పై తాత్కాలిక మార్కెట్ షెడ్ల ను నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల ప్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైకెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, యెల్లంకి వంశీధర్, ప్రజా ప్రతి నిధులు, వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న



**కరీంనగర్ టౌన్, మే 22( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను శుక్రవారం సాయంత్రం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలెక్టర్‌ను కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ మార్కెట్ యార్డు అభివృద్ధితో పాటు రైతులకు సంబంధించిన పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మార్కెట్ యార్డులో కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి అదనపు లారీలను ఏర్పాటు చేయాలని, గన్ని బ్యాగుల కొరత తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రైతులకు మార్కెట్ యార్డులో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు. మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని, లారీలు, గన్ని బ్యాగుల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా కృషి చేస్తోందని, రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపినట్లు ఆకుల నరసన్న పేర్కొన్నారు. రైతు సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మద్యం అలవాట్ల కోసం చోరీలకు పాల్పడిన యువకులు

## – ఇద్దరు నిందితుల అరెస్ట్ -- 6 ఎక్సైడ్ బ్యాటరీలు, ఆటో, కారు స్వాధీనం



**వీణవంక, మే 22 ( ప్రజాజ్యోతి )** చల్లూరు గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో జరిగిన బ్యాటరీ చోరీ కేసును వీణవంక పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని, చోరీకి గురైన 6 ఎక్సైడ్ బ్యాటరీలను అలాగే నేరానికి ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, కేశవపట్నం మండలం కరీంపేట్ గ్రామానికి చెందిన మహమ్మద్ బాబా, మొలంగూరు గ్రామానికి చెందిన లోకిని ప్రశాంత్‌లు తమ సహచరుడు మహేష్ ప్రేరణతో చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. మద్యం మరియు ఇతర చెడు అలవాట్లకు బానిసలైన నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ నేరాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 20వ తేదీ రాత్రి చల్లూరు గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ గోడ దూకి లోపలికి ప్రవేశించిన నిందితులు కంప్యూటర్ ల్యాబ్ తాళాలు పగులగొట్టి అందులో ఉన్న 6 బ్యాటరీలను అపహరించి ఆటోలో తరలించారు. అనంతరం వాటిని మొలంగూరు గ్రామ సమీపంలో ఓ కారులో దాచిపెట్టారు. ఇక మరొక చోరీకి వెళ్తున్న సమయంలో బొంతుపల్లి క్రాస్ రోడ్ వద్ద పోలీసులు అనుమానంతో వాహనాలను తనిఖీ చేయగా నిందితులు పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితుల సూచన మేరకు ఏపీ 39కేసీ 9126 నంబర్ గల కారులో దాచిన 6 ఎక్సైడ్ బ్యాటరీలను, అలాగే నేరానికి ఉపయోగించిన టీజీ 35టీ 1002 నంబర్ గల ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా ప్రధాన నిందితుడు మహేష్ పరారీలో ఉండగా, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ కేసును ఛేదించిన వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ ఎన్. మోహన్, కానిస్టేబుల్స్ రఘుపతి, కోమల్, సురేష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

# విద్యార్థుల విజయాలతో ధర్మారం విద్యారంగానికి ప్రత్యేక గుర్తింపు

## ప్రతిభావంతులను సన్మానించిన అధికారులు



**ధర్మారం, మే 22 (ప్రజాజ్యోతి న్యూస్):** ధర్మారం మండలం విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు సాధిస్తూ ప్రతిభావంతుల కేంద్రంగా నిలుస్తోందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్ పేర్కొన్నారు. శుక్రవారం బొమ్మారెడ్డిపల్లిలోని మహేశ్వర ఫంక్షన్ హాల్‌లో కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సహకారంతో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "విద్యార్థి ప్రతిభ పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవం" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి తొలిమెట్టు కార్యక్రమంలో జిల్లా స్థాయిలో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ధర్మారం మండలం నుంచే రావడం గర్వకారణమన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించడం మండల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని తెలిపారు. కార్యక్రమంలో వివిధ తరగతుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 100 మంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఎఫ్ఎల్ఎన్‌లో జిల్లా స్థాయి విజయం సాధించిన ఉపాధ్యాయులు, పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు నమోదు చేసిన ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ మరియు కేజీబీవీ ప్రిన్సిపాళ్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. మండల, జిల్లా టాపర్లకు మెమెంటోలు, గోల్డ్ మెడల్స్, నగదు బహుమతులు ప్రదానం చేశారు. పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ధర్మారం మండలం పెద్దపల్లి జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్న ఏఎంఓ, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారులను, సహకరించిన కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించార ు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచిస్తూ భవిష్యత్ విద్యాభ్యాసంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి. ప్రభాకర్, జిల్లా రిసోర్స్ పర్సన్లు కిరణ్, కృష్ణారెడ్డి, అల్లోకిత్ టీం లీడర్ సమీద్ అహ్మద్, లీడ్ ఇండియా స్టేట్ ట్రైనింగ్ మేనేజర్ తాడూరి శ్రీనివాసచారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు షీలా, వెంకటేశ్వర్లు, సరిత, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కొలుముల పెద్ద గంగన్న, మల్లవ్వ, వేల్పుల నాగరాజు, వాక్యాతలు జాడి శ్రీనివాస్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తల్లి చివరి కోరికను నెరవేర్చిన కుటుంబం

## –నేత్ర, శరీర దానంతో మానవతా సందేశం




కరీంనగర్ టౌన్, మే 22 (ప్రజాజ్యోతి ) కరీంనగర్ పట్టణంలోని మాణికేశ్వర్ నగర్కు చెందిన ఉపాధ్యాయులు చర్లపల్లి కుమారస్వామి కుటుంబం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. కుమారస్వామి తల్లి భారతి అనారోగ్యంతో హైదరాబాద్లో చికిత్స పొందుతూ మరణించగా, ఆమె జీవించి ఉన్నప్పుడే వ్యక్తం చేసిన చివరి కోరికను కుటుంబ సభ్యులు గౌరవంగా నెరవేర్చారు. మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడాలనే భారతి ఆశయం మేరకు ముందుగా నేత్రదానం నిర్వహించారు. అమ్మ ఐ ఆర్గాన్ బాడీ ప్రమోటర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గంజి ఈశ్వర్ లింగం ఆధ్వర్యంలో, వాసన్ ఐ బ్యాంక్ సహకారంతో నేత్రాలను దానం చేశారు. అనంతరం ఆమె పార్థివ దేహాన్ని సదాశివ ఫౌండేషన్ సహకారంతో నేత్రాలను దానం అనంతరం ఆమె పార్థివ దేహాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి శరీరదానంగా అప్పగించారు. మరణానంతరం శరీరం మట్టిలో కలిసిపోవడం కన్నా, మరొకరి జీవితానికి వెలుగు నింపడం గొప్పది" అనే భావనతో కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. చర్లపల్లి కుమారస్వామి-వనజ, శ్రీధర్-నాగరాణి, విజయలక్ష్మి-రాజయ్య, అరుణ-శ్రీనివాస్లు సమాజానికి ఆదర్శంగా నిలిచారని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవులు నలిమెల భాస్కర్, అన్నవరం దేవేందర్తో పాటు ఉపాధ్యాయ సంఘం నాయకులు వీరగోని పెంటయ్య, బుర్ర తిరుపతి, బూర్ల వెంకటేశ్వర్లు, యుగంధర్, కందుకూరి అంజయ్య తదితరులు భారతి గారికి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ నాయకులు లయన్ డ్డి, కెప్టెన్ మధుసూదన్ రెడీ, శంకర్ పసాద్ రెడ్డి,పెంటయ్య, బుర్ర తిరుపతి, బూర్ల వెంకటేశ్వర్లు, యుగంధర్, కందుకూరి అంజయ్య తదితరులు భారతి కీ నివాళు లర్పించారు. లయన్స్ క్లబ్ నాయకులు లయన్ రాజిరెడ్డి, కెప్టెన్ మధుసూదన్ రెడ్డి, శంకర్ ప్రసాద్ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఎన్. కనకయ్య, రాజకనకయ్య తదితరులు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. సమాజ హితం కోసం నేత్ర, శరీర దానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారు రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. భారతి సేవా భావం మరణానంతరం కూడా ఎన్నో మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.



# డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు

## శాశ్వత పరిష్కారం కోసం దశల వారీగా ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తాం.

## రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల వెల్లడి

కరీంనగర్ టౌన్, మే 22( ప్రజాజ్యోతి ) కరీంనగర్ నగరంలోని కోతిరాంపూర్ లోగల డంపింగ్ యార్డు వల్ల నగర ప్రజలకు ప్రాణహాని ఉందని, డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారం చూపని పాలకులపై దశల వారిగా ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని సీపీఐ,సీపీఎం,సీపీఐ ఎం.ఎల్.మాస్ లైన్,బిఆర్ఎస్,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల నాయకులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,గుడికందుల సత్యం,జంగిలి ఐలెందర్ యాదవ్,జిందం ప్రసాద్,కొక్కిరాల సత్యారావు వెల్లడించారు. శుక్రవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ డంపింగ్ యార్డు సమస్యతో ప్రజలేదుకొంటున్న ఇబ్బందులు – శాశ్వత పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ పై సురేందర్ రెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి పార్టీకి నగరంలో అధికారం అప్పగిస్తే నెల రోజుల్లో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరిస్తామని బిజెపికి చెందిన కేంద్ర మంత్రులు ప్రగల్భాలు పలికి, ఆ సమస్యను గాలికి వదిలేసారని, నగరానికి చెందిన కేంద్ర మంత్రి బండి సంజయ్ హుజరాబాద్ లో డంపింగ్ యార్డ్ పై ఉద్యమం చేస్తున్నారు తప్ప కరీంనగర్ లో ఎందుకు డంపింగ్ యార్డ్ తొలగించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. కరీంనగర్ కు చెందిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇద్దరు కరీంనగర్ కు చెందినవారు ఉన్నప్పటికీ ప్రజల ఆరోగ్య పరిస్థితులను పట్టించుకోవడం లేదని, రోజు డంపింగ్ యార్డ్ వద్ద రావణకాష్టం లాగా దట్టమైన పొగ మంటలు వస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాల గురించి పట్టించుకోవడంలేదని, ప్రధానంగా కోతి రాంపూర్ అల్కాపురి, లక్ష్మీ నగర్,



కట్టారాంపూర్,హనుమాన్ నగర్,గణేష్ నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని, వృద్ధులు చిన్న పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అస్తమా ఉన్నవారి పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని అన్నారు. పేరుకే స్మార్ట్ సిటీ అని దుర్గంధం మాత్రం వెదజల్లుతుందని, కాలుష్యం కలుషితం అవుతుందని, సుదూర ప్రాంతాల నుండి కూడా చెత్త కోతి రాంపూర్ లోగల డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారని కాలుష్యం మరింత కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ తరలింపు పై, దీర్ఘ కాలిక పరిష్కారం కోసం, ప్రజల ఆరోగ్యాలను కాపాడడం కోసం ఐక్యంగా ప్రజల భాగస్వామ్యంతో పోరాటాలు నిర్వహిస్తామని, త్వరలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం కలిసి వచ్చే రాజకీయ పార్టీలు,స్వచ్ఛంద సంస్థలతో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సురేందర్ రెడ్డి,సత్యం,ఐలేందర్ యాదవ్,ప్రసాద్, సత్యారావు లు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ , సీపీఎం నగర కార్యదర్శులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,గుడికందుల సత్యం,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ కార్పొరేటర్ జంగిలి ఐలేందర్ యాదవ్, సీపీఐ ఎం.ఎల్.మాస్ లైన్ జిల్లా నాయకులు జిందం ప్రసాద్,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నగర అధ్యక్షులు కొక్కిరాల సత్యారావు,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు న్యాలపట్ల రాజు,టేకుమల్ల సమ్మయ్య,కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బీర్ల పద్మ, కొట్టె అంజలి,బూడిద సదాశివ ,నాయకులు బాకం ఆంజనేయులు,నాయిని సురేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ చౌక్‌లో బీజేపీ శ్రేణుల సంబరాలు




కరీంనగర్ కార్పొరేషన్, మే 22 (ప్రజాజ్యోతి ) కరీంనగర్ నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేయడంతో నగరంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్' (ఖజఖీ) కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మూడు ప్రధాన ప్రాజెక్టులకు మొత్తం రూ. 5,681 కోట్లను ఆమోదించగా, అందులో కరీంనగర్ నగరానికి ప్రత్యేకంగా రూ. 840 కోట్ల ప్యాకేజీ లభించింది. ఈ నిధుల మంజూరులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారని బీజేపీ నాయకులు తెలిపారు. నగరాభివృద్ధికి ఇది చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో బీజేపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాయి బ్రహ్మణ వీధి, శ్రీపాద కాలనీ లో నీటి వసతి కొరకు ప్రత్యేక చర్యలు



మంథని, మే 22 (ప్రజాజ్యోతి): వేసవిలో నీటి ఏద్దడి నివారణ చర్యల్లో భాగంగా మంథని పట్టణంలోని 7వ వార్డు నాయి బ్రహ్మణ వీధిలో నీటి బోరు, 1వ వార్డు శ్రీపాద కాలనీలో సింటేక్స్ ట్యాంక్ లను మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో స్థానిక కౌన్సిలర్స్ జంబోజు శ్రీమతి సమ్మయ్య, కుర్ర లింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు నీటి కొరత లేకుండా నివారణ చర్యలు చెప్పట్టడం జరిగిందన్నారు. నీటి సమస్యను తొలగించినందుకు వార్డు ప్రజలు చైర్మన్, పాలక వర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి సమ్మయ్య, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, యేల్లంకి వంశీధర్, ప్రజా ప్రతి నిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా రాజేష్ ఠాకూర్ నియామకం



జమ్మికుంట, మే 22 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన రాజేష్ ఠాకూర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ... బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు క్రాంతి కిరణ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. పార్టీ అగ్రనాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి, ఎస్సీ సామాజిక వర్గ సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ప్రజల్లో నిరంతరం ఉంటూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## భూమి మీద పెట్టుబడి భవిష్యత్తులో పిల్లలకు ఆదాయం

### ఎలుక సంతోష్ కుమార్ తనుశ్రీ చైర్మన్



తిమ్మాపూర్ మే 22( ప్రజా జ్యోతి ):- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ లో శుక్రవారం తనుశ్రీ చైర్మన్ ఎలుక సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవలే భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ బంగారంపై ఒక సంవత్సరం పాటు ఎవరు పెట్టుబడి పెట్టవద్దని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమావేశంలో తనుశ్రీ ఇన్ఫ్రా చైర్మన్ ఎలుక సంతోష్ కుమార్ మాట్లాడుతూ భూమిపై పెట్టుబడి పెట్టిన వారు భవిష్యత్తులో ఎప్పటికీ నష్టపోరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు,రాంగోపాల్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ జ్యోతి, శోభ రాణి, నరేష్,చందు రఘుపతి, తిమ్మాపూర్ మండల రిపోర్టర్ కొంపల్లి శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ తోట దగ్ధం... రైతుకు రూ.4 లక్షల నష్టం



కథలాపూర్, మే 22(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలం సిరికొండ గ్రామా నికి చెందిన అల్లోట్ ప్రమోద్అనే రైతు గత మూడేళ్ల క్రితం 1.5 ఎకరాల్లో పామాయిల్ మొక్కలు వేసి సాగు చేస్తు న్నాడు. కాగా గుర్తు తెలియని వ్యక్తులు పక్కన అగ్గి పెట్టడంతో మంటలు కిలోమీటర్ల మేర వ్యాపించాయి. అగ్నికి పామాయిల్ మొక్కలకు అంటుకుని మొక్కలు పూర్తిగా కాలిపోయాయి. వేగంగా మంటలు వ్యాపించడంతో కోతకు వచ్చిన పామాయిల్ తోటలోని చెట్లు డ్రిప్ పైపులు, స్టార్టర్ మోటర్లతో సహా బిందు సేద్యం పరి కరాలు అగ్నికి ఆహుతయ్యాయి. పంట ఎదుగుతున్న సమయంలో ప్రమా దవ శాత్తు ఇలా జరగడంతో రూ.4 లక్షల మేర నష్టం వాటిల్లిన ట్లు బాధిత రైతు, గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం బాధిత రైతును ఆదుకోవాలని కోరారు.

## తిరుమలాపూర్ లో నూతన ట్రాన్స్ ఫార్మర్ బోరు బావిని ప్రారంభించిన మంత్రి అడ్లూరి..



గొల్లపెల్లి మే 22 ప్రజాజ్యోతిగొల్లపెల్లి మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో వరి మొక్కజొన్న పండించిన రైతులు ఆందోళన చెందవద్దని జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం మొక్కజొన్నను పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు శుక్రవారం గొల్లపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలోని ధాన్యము కొనుగోలు కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ట్రాన్స్ ఫార్మర్ బోరు బావిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారుఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఈరబీ సీజన్ లో పెద్ద మొత్తంలో వరి మొక్కజొన్న దిగుబడులు వచ్చాయని అన్నారు రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లాలో పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారుజగిత్యాల జిల్లాలో ఇప్పటికే 2.61లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని ఆయన మిగిలిన ధాన్యం కొనుగోలు చేయడానికి నిత్యం అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారురాష్ట్రంలో ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంలో పనిచేస్తున్న తాము సమస్యలను చూసి పారిపోయే పరిస్థితి లేదని సమస్య పరిష్కారం అయ్యే వరకు ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారుతిరుమలాపూర్ గ్రామ రైతులు ఐక్యతతో సొసైటీని ఏర్పాటు చేసుకోవడమే కాకుండా ధాన్యము కొనుగోలుకు రైతులు సమిష్టిగా నిధులు సేకరించి స్థలం కొనుగోలు చేసినందుకు మంత్రి అభినందించారు తిరుమలాపూర్ గ్రామంలో సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకరిస్తానని రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు సహకరించాలని మంత్రి కోరారు ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ గొల్లపెల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లి గంగన్న ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్ సర్పంచ్ కాశ గంగధర్ వివిధ గ్రామాల సర్పంచులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డప్పుల చప్పుళ్ల మధ్య ఘనంగా గంగమ్మ తల్లి బోనాలు

### భూపతిపూర్ పెద్ద చెరువులో వైభవంగా తెప్పోత్సవం నిర్వహణ



రాయికల్, మే 22 (ప్రజా జ్యోతి) భూపతిపూర్ గ్రామంలోని పెద్ద చెరువు కట్టపై వెలసిన గ్రామదేవత గంగమ్మ తల్లికి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి, డప్పుల చప్పుళ్లు, భక్తుల హర్షధ్వానాలతో చెరువు కట్ట ప్రాంతం కళకళలాడింది .సాంప్రదాయ ఆచారాలను పాటిస్తూ మహిళలు తలపై బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. సన్నపు వల గొల్లెం, డప్పుల వాయిద్యాలతో యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నార ు.అనంతరం పెద్ద చెరువులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్పపై అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి తెప్పోత్సవాన్ని నిర్వహించారు. చెరువు నీటిమధ్యలో సాగిన ఈ తెప్పోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యుత్ దీపాలతో అలంకరించిన తెప్ప చెరువులో తిరుగుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రతి సంవత్సరం గంగమ్మ తల్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ అధ్యక్షులు, క్యాషియర్, సంఘ సభ్యులు, మహిళలు, పిల్లలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల--ఒడ్యాడ్ బస్సు సౌకర్యం ప్రారంభం

### - ప్రత్యేక చొరవ తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్




భీమారం మే 22 ప్రజా జ్యోతి కోరుట్ల నుండి ఒడ్యాడ్ వరకు ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న బస్సు సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో శుక్రవారం నుండి ప్రారంభమైంది. ఈ బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడంతో ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు .గ్రామీణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, రైతులు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను గుర్తించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులతో చర్చించి బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేశారు. దీంతో ప్రజలకు శాశ్వత పరిష్కారం లభించినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ బస్సు సేవల ద్వారా విద్యార్థులు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకునే అవకాశం కలగగా, ఉద్యోగులు సౌకర్యవంతంగా ప్రయాణించగలుగుతున్నారు. అలాగే రైతులు, గ్రామీణ ప్రజలు తమ అవసరాల నిమిత్తం ఇబ్బం దులు లేకుండా రాకపోకలు సాగించగలుగుతారు. "ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారం చూపే నాయకుడే నిజమైన ప్రజానాయకుడు" అని పేర్కొంటూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కానుగంటి శ్రీనివాస్, బొమ్మెన ప్రశాంత్, ఉపసర్పంచ్ కంచి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శం

**– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**కొండాపూర్ ఘటన బాధాకరం.. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలి**





**మేడిపల్లి,మే22 ప్రజాజ్యోతి**దేశంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఇటీవల మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని శివగంగ కోనేరు వద్ద ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందిన శివ, శర్విందు, మహాన్విత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ ఘటన బాధాకరమని, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.అనంతరం మేడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో 22 మంది లబ్ధిదారులకు రూ.22 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అలాగే రూ.5.76 లక్షల విలువైన 19 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. భీమారం మండల పరిధిలో రూ.19 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులు, రూ.5.20 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారాయని అన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని తమిళనాడు ప్రభుత్వం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకాన్ని కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్నాయని తెలిపారు.రాష్ట్రంలో నిర్వహించిన కుల గణన తర్వాత కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనగణన కార్యక్రమంపై దృష్టి సారించిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. కుల, మత, పార్టీ భేదాలు లేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

త్వరలో అమలు చేయనున్న ఇందిరమ్మ భీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సంక్షేమ పథకాల అమలులో వెనుకడుగు వేయడం లేదన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పథకం ద్వారా సొంత ఇంటి కల నెరవేరడమే కాకుండా అనేక మందికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తున్నాయని అన్నారు. త్వరలో రెండో దశలో మరిన్ని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్,మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, ఎమ్మార్వో మునీందర్, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, బలగం రాజేష్, ఆయా గ్రామ సర్పంచులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో బీహార్ కార్మికుడి మృతి



**కొడిమ్యాల, మే 22,(ప్రజాజ్యోతి):** బీహార్‌కు చెందిన మిల్లు కారి ్మకుడు ఆకస్మికంగా మృతి చెందిన ఘటన కొడిమ్యాల మండలంలో శుక్రవారం చోటుచేసు కుం ది.ఎస్సై సందీప్ తెలిపిన వివ రాల ప్రకారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామం లోని శ్రీ లక్ష్మి సాయి ఇం డస్ట్రీస్ రైస్‌మిల్లులో హమాలీ పని చేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్ కుమార్ షా(32) పని ముగించుకుని గదిలో నిద్రపోయిన అతడు రాత్రి వరకు స్పంది ంచకపోవడంతో సహచరులు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలి పారు. మృతిపై ఎలాంటి అనుమానం లేదని మృతుడి బావ సకలదేవ్ షా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గంజాయి నిషేదిత తనిఖీలు

గొల్లపెల్లి మే 22ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనలతో, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది ట్రెయిన్డ్ డాగ్ స్క్వాడ్ సహాయంతో గంజాయి మరియు ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల కోసం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా యువతకు గొల్లపల్లి ఎస్సై ఏం కృష్ణ సాగర్ రెడ్డి ప్రత్యేక అవగాహన కల్పించారు గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని ఆరోగ్యంతో పాటు కుటుంబ మరియు సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. అలాంటి నిషేధిత పదార్థాలకు దూరం గా ఉండాలని ఎవరైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని గంజాయి విక్రయాలు రవాణా లేదా వినియోగంలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు

# అగ్నికి ఆహుతి ..

- వంద ఎకరాల్లో పంట నష్టం
- ధర్మాజీపేటలో వరి గడ్డి కట్టలు , మామిడి తోటలు దగ్ధం..
- తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులు
- మండలంలో ఫైర్ ఇంజన్ లేక రైతుల ఆవేదన

**రాయికల్, మే 22 (ప్రజా జ్యోతి)**రాయికల్ మండలం ధర్మాజీపేట పరిసర ప్రాంతాల్లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు సుమారు వంద ఎకరాలకు పైగా వ్యాపించి వరి పంట గడ్డి కట్టలు, మామిడి తోటలు, మామిడికాయలు పూర్తిగా కాలిపోయాయి. మంటల ధాటికి పొలాల గట్ల చివర ఏర్పాటు చేసిన మోటర్లు, పైప్‌లైన్లు కూడా దగ్ధమయ్యాయి. మామిడి చెట్లపై ఉన్న కాయలు కరాబ్ కావడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంటలను అదుపు చేసేందుకు రైతులు స్వయంగా ప్రయత్నాలు చేసినప్పటికీ అప్పటికే భారీ నష్టం జరిగిపోయింది.

**మండలంలో ఫైర్ ఇంజన్ లేక రైతుల ఆవేదన...**

మండలంలో స్థానికంగా ఫైర్ ఇంజన్ సౌకర్యం లేకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ఘటనతో ప్రాంత రైతులు ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.

**అప్రమత్తతతో మంటలు ఆర్పిన గ్రామస్తులు...**

ధర్మాజీపేట్ గ్రామంలో మ ంటలు ఇండ్ల వరకూ వ్యాపించడంతో గ్రామస్తులు అప్రమత్తమై వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో మామిడి తోటలు పూర్తిగా మంటలకు ఆహుతి కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి గ్రామస్తులు స్పందించకపోతే మరింత నష్టం జరిగేదని స్థానికులు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకొని అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని

## ఫైర్ ఇంజన్ లేక ఇబ్బందులు..



రాయికల్ మండలంలో ఫైర్ ఇంజన్ సౌకర్యం లేకపో వడంతో అగ్నిప్రవ ాదాల సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుం ్కొంటున్నారు. మంటలు చెలరేగినప్పుడు సమయానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకో లేక రైతులకు భారీ నష్టం జరుగుతో ంది. వెంటనే రాయికల్ మండలానికి ప్రత్యేక ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేసి ప్రజలకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

## మామిడి పంటను నష్టపోయాను...



మా మామిడి తోటలో సుమారు ఒక ఎకరం వరకు మంటలు వ్యాపించి పూర్తిగా కాలిపో యింది. చెట్లతో ప ాటు మామిడి కా య లు కూడా అగ్నికి ఆహుత య్యాయి. ఈ ఘటన వల్ల నాకు దాదా పు లక్ష రూపాయల వరకు నష్టం జరిగి ంది. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్ట పరిహారం అందిం చాలని కోరుతున్నాను. **లావుడ్య సురేష్, రైతు, ధర్మాజీపేట్**